RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 26 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 91



2 లో

## తాటిపర్తి తరపున ప్రచారంలో పాల్గొన్న సతీమణి

# పట్టు బిగిస్తున్న పసుపు దళం



- మంత్రి సురేష్ కు ముచ్చెమటలు పట్టిస్తున్న వైనం
- గెలుపు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సత్య



2 లో

అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లాలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి.ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ కోస్తా ప్రాంతంలో దూసుకుపోతున్న వైనం కనిపిస్తుంది.పాత జిల్లాలోని పర్చూరు, అద్దంకి, చీరాల, ఒంగోలు,కొండపి, కనిగిరి నియోజకవర్గాల్లో టీడీపీ బలంగా వేళ్ళూనుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఓటమి రుచి ఎరుగని మంత్రి సురేష్, కొండెపి నియోజకవర్గం లో ఎదురీదుతున్న పరిస్థితి ఏర్పడింది. ఇక్కడ టీడీపీ నుంచి కూడా వరుసగా రెండు పర్యాయాలు విజయం సాధించి, హ్యాట్రిక్ విజయం కోసం తహతహలాడుతున్న డోలా బాలవీరాంజనేయ స్వామికి అనుకూలంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. మొదట్లో సురేష్,పేరు కొండపికి కేటాయించిన తర్వాత, అంతా బాగానే ఉంది అని భావించారు. రెండు నెలల పాటు సురేష్ కు అనుకూలంగా వాతావరణం ఉండడం గమనించాల్సిన విషయం. తాజాగా చంద్రబాబు నాయుడు జిల్లాలో పర్యటించిన తర్వాత పలు నియోజకవర్గాల్లో టీడీపీ ఒక్కసారి గెలుపు బాట పట్టిందని చెప్పాలి. సురేష్ యర్రగొండపాలెం ఎమ్మెల్యే గా, మంత్రిగా ఉన్న తరుణంలో, చంద్రబాబు కాన్వాయ్ మీద రాళ్ళు వేయడం, చొక్కా విప్పి సురేష్ చేసిన విన్యాసాలను టీడీపీ నాయకులు మరిచిపోలేదు. సురేష్,కొండెపి రాగానే,అక్కడి టీడీపీ నాయకులు ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, సురేష్ పోకడలపై ప్రత్యేక దృష్టి సారించారు

## అన్నా గెలుపు కోసం 25వ వార్డు లో ఇంటింటి ప్రచారం





2 లో

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు గెలుపు లక్ష్యంగా గురువారం 25వ వార్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ చాటకొండ చంద్ర నేతృత్వంలో ప్రచారం నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో మరో సారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తధ్యమని, మార్కాపురం ఎమ్మెల్యే గా అన్నా రాంబాబు ను గెలిపించు కోవడం ద్వారా మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చంద్ర ప్రజలకు వివరించారు. మే 13 న జరిగే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా అన్నా రాంబాబు ను, ఎంపీ గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.ప్రచార కార్యక్రమంలో

## ఏమైనా చేస్తా... నేనింతే...

- చిరు వ్యాపారులపై ప్రతాపం చూపుతున్న ఎక్సైజ్ అధికారి
- నీళ్లు అమ్ముకున్నా కేసు నమోదు చేస్తా....
- షాపులు తెరవవద్దు.... నా సంగతి మీకు తెలియదు అంటున్న అధికారి



2 లో

## తాటిపర్తి తరపున ప్రచారంలో పాల్గొన్న సతీమణి

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గంలోని పుల్లలచెరువు మండలం నర జాముల తండా లో నిర్వహించిన ప్రచారంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్ది తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్య సీమ చౌదరి, వదినమ్మ వనజ లు మండల ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.గడప గడపకు తిరుగుతు ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయాలని,వైఎస్. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ అభ్యర్ది చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఒక ఓటు, తాటిపర్తి చంద్రశేఖర్ కి ఒక ఓటు వెయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి ,యంద్రపల్లి సర్పంచ్, సుబ్బారావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పట్టు బిగిస్తున్న పసుపు దళం

మొదటి పేజి తరువాయి

అని సమాచారం. ఈ క్రమంలోనే టీడీపీ రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య కు, కొండపి ని గెలిపించేందుకు వచ్చే బాధ్యతలు చంద్రబాబు అప్పగించారు. అప్పటి నుంచి సత్య నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేస్తూ, సురేష్ ను ఓటమి అంచుకు తీసుకుని వెళ్ళారు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇక సురేష్, యర్రగొండపాలెం నియోజకవర్గం లో చేసిన తప్పులు,వర్గ రాజకీయాలు, వేర్పాటు వాద ధోరణి తదితర అంశాలను కొండపి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు గుర్తించారు నియోజకవర్గం లో వైకాపా లో ఉన్న వర్గాలను,సురేష్ ఏకతాటి మీదకు తీసుకుని రావడం లో విఫలం అయ్యాడు అని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు.ముఖ్యంగా ఏరు దాటిన తర్వాత తెప్ప తగలేసే తత్వం ఉన్న సురేష్ ను నమ్మే స్థితిలో వైకాపా నాయకులు, కార్యకర్తలు లేరని విశ్వసనీయ వర్గాల సమాచారం. మొత్తం మీద సురేష్, కొండపి నియోజకవర్గం లో ఏటికి ఎదురీదుతున్నట్లు స్పష్టం అవుతోంది.

## అన్నా గెలుపు కోసం 25వ వార్డు లో ఇంటింటి ప్రచారం

మొదటి పేజి తరువాయి

నాయకులు తాళ్ళపల్లి ప్రసాద్,రామడుగు రమేష్,కాళ్ల ఆది, ఎల్ఐసి శేషగిరి,బీసా వాసు,బూమ. శ్రీకాంత్,తెడ్ల శంకర్, గొనుగుంట్ల మధు,పెసల జనార్ధన్,గొంట్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 10 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక

అగ్ని న్యూస్, పొదిలి: నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విఘ్నేష్ రెడ్డి సమక్షంలో పొదిలి మండలంలోని టి సల్లూర్ గ్రామ ఎస్సీ పాలెం నుంచి 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోచేరారు. టి సల్లూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఇండ్ల.యేసు, ఇండ్ల.సుబ్బారావు,ఇండ్ల.రామయ్య,ఇండ్ల.లక్ష్మయ్య,ఇండ్ల.దేవసహాయం, ఇండ్ల.లాజరు, మంద.సిద్దయ్య, మంద మల్లయ్యపలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎస్సీలు అంటే వైసిపి పార్టీకి చిన్న చూపని గత ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని తమకు ఏమి చెయ్యక పోగా పార్టీ మారుతున్నామని వైసిపి నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు.

# ఏమైనా చేస్తా... నేనింతే...

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఎన్నికల నేపథ్యంలో ఎర్రగొండపాలెం ఎక్సైజ్ అధికారి పని వివాదాస్పదంగా మారుతుంది. తన పరిధిలో కొందరు షాడోలను ఏర్పాటు చేసుకుని మరి మద్యం అమ్ముతున్న వారి వివరాలు సేకరిస్తూ ప్రజలతో పాటు ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు డివిజన్లో వినపడుతున్నాయి. తన పరిధిలోని కొన్ని షాపులలో బదులుగా ఉన్న వారిని నయానబయాన హెచ్చరించి కేవలం అమ్మకాలు జరుగుతున్న ప్రాంతాలను మాత్రమే గుర్తించి మరి తన పని తీరు ప్రవర్తిస్తున్నారు. గతంలో ఏ ఎక్సైజ్ అధికారి చేపట్టిన రీతిలో తన బాధ్యతలు నిర్వహిస్తున్నారని ప్రజల సైతం అంటున్నారు.అసలే ఎన్నికల సమయం మందు బాబుల అత్యుత్సాహాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారి తన హవా కొనసాగిస్తున్నారు. డివిజన్ పరిధిలో అనేక షాపులు ఉన్నా కూడా ఎక్కడెక్కడ ఏ షాపులో ఎన్ని అమ్మకాలు జరిగాయని ముందస్తు లెక్కలు తీసుకొని మరి కేవలం ఆ షాపుల పైననే ఆ ప్రాంతంలోని బాధ్యతలు నిర్వహిస్తున్న కుమ్మక్కై తన ప్రతాపం చెపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. గత కొద్దిరోజుల క్రితం సుమారు 200 మద్యం బాటిళ్లు దొరికిన వాటిపై కేవలం పెట్టి కేసులు మాత్రమే నమోదు చేసి ఉన్నారు.వారి వద్ద నుండి ఆమ్యామ్యాలు దిగమింగి మరి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేయడమే కాక పట్టుబడిన మద్యం బాటిల్ లెక్క మాత్రం ఎవరికి తెలియని విషయం. పట్టుబడిన మద్యం పార్టీలను సైతం అమ్ముకున్నారని వార్తలు అక్కడ వినపడుతున్నాయి.ఆ ప్రాంతంలో ఆ షాపులో పనిచేస్తున్న ఒక ఉద్యోగిని అదుపులో ఉంచుకొని మరి అధికారి తన స్వలాభం కోసం వివరాలు సేకరించడంతోపాటు దాడులు నిర్వహించి తాము పట్టుకున్నట్లుగా మభ్యపెట్టడమే కాక పట్టుకున్న మద్యాన్ని లెక్కల లో చూపకుండా అమ్మకాలు చేశారని వార్తలు నియోజకవర్గం లో వినపడుతున్నాయి .200 పైచిలుకు మద్యం బాటిళ్లు దొరికిన విషయం నేటికీ రికార్డులలో లేకపోవడం విశేషం ఈ విషయం కేవలం బాటిల్లను అమ్మకాలు చేసి వివరాలు బయటకు తెలియజేసిన సంబంధిత ఉద్యోగి మరియు బాటిల్లు స్వాధీనం చేసుకున్న అధికారి కేవలం కొందరి పైన పెట్టి కేసులు నమోదు చేసిన పరిస్థితి ఇక్కడ కనపడుతుంది. అలాగే నాలుగు రోజుల క్రితం పట్టణంలోని ప్రధాన రహదారిలో హెూటల్ నిర్వహించుకుంటున్న ఒక యువకుడిని సంబంధం లేకుండానే కార్యాలయం కి తీసుకెళ్లారు. ఆ యువకుడివద్ద నుండి 5000 ఇస్తేనే కేసు నమోదు చేయకుండా ఉంటామంటూ బెదిరించినట్లు సమాచారం.విషయం తెలుసుకున్న స్థానికులు కొందరు ఆ అధికారిని సంప్రదిస్తే నేనింతే నేను ఏమైనా చేస్తాను ఎవరి పైన అయినా కేసులు పెట్టే అధికారం నాకు ఉందని అధికారి బహిరంగంగానే తెలియజేస్తున్నారంటే అధికారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఆ అధికారి డివిజన్ పరిధిలోని ప్రతిచోట విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతూనే ఉన్నాయి ముఖ్యంగా ఆ అధికారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత డివిజన్లో నాటు సార అధికమైంది.బెల్టు షాపులు అధికమయ్యాయి. వాటి విషయాన్ని పక్కనపెట్టి మరి ఆ అధికారి వైన్ షాపులు వద్ద హెూటల్ తెరవవద్దు గ్లాసు నీళ్లు ఇవ్వవద్దు జారీ చేస్తూ చిరు వ్యాపారుల పొట్టలపై కొడుతున్నారని బాధితులు వాపోతున్నారు. మొత్తం మీద ఆ అధికారి పనితీరు మాత్రం డివిజన్. పరిధిలో వివాదాస్పదంగా మారింది. ముడుపుల మత్తులో మునిగి తేలుతూ ముడుపులు ఇచ్చిన వారికి మద్దతు తెలియజేస్తూ చిరు వ్యాపారులపై తన ప్రతాపం చూపుతున్నారని ఇటువంటి అధికారి మాకు వద్దు అంటూ చిరు వ్యాపారులు కోరుతున్నారు

## దోమల నివారణతోనే వ్యాధుల నిర్మూలన సాధ్యం




అగ్ని న్యూస్, పెద్దారవీడు: దోమల నివారణతోనే వ్యాధుల నిర్మూలన సాధ్యమని డాక్టర్ జగదీష్ తెలిపారు.ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పెద్దారవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దోమలను నిర్మూలిద్దాం దోమల ద్వారా వచ్చు వ్యాధుల్ని అరికడదాం, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి తొలిమెట్టు,ప్రజారోగ్యానికి దోమలు చేటు ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ ప్రారంభించినారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు కాల్వలలో నీరు ఎప్పటికప్పుడు పారే విధంగా చూసుకోవాలని వాడిన కొబ్బరి బోండాలు పాత టైర్లు తగలబెట్టాలని కోరారు. అదేవిధంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్ మాట్లాడుతూ వేపాకు పొగ దోమలకు సెగ అంటూ ప్రతి గ్రామంలోనూ ఆరోగ్య కార్యకర్తలు అందరూ పరిసరాల పరిశుభ్రత గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరినాథ్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్రావు, హెల్త్ సూపర్వైజర్ సుభాని ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ముత్తుముల సమక్షంలో టిడిపిలో చేరిన

# బసినేపల్లి సర్పంచ్




అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో బేస్తవారిపేట మండలం, బసినేపల్లె గ్రామ సర్పంచ్ వినుకొండ బుజ్జిబాబు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బసినేపల్లె పంచాయతీలో అశోక్ రెడ్డి అత్యధిక మెజార్టీ తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీని వీడి టీడీపీలో చేరిన తెల్ల గొల్ల వెంకటేశ్వర్లు, పుల్లయ్య, జొన్న జేమ్స్, పగ్గాల రాము తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన అశోక్ రెడ్డి





అగ్ని న్యూస్,కంభం:మండలంలోని ఎర్రబాలెం సమీపంలో ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలైన విషయం తెలిసిందే. మృతుడితో పాటు క్షతగాత్రులందరూ అర్ధవీడు మండలం మొహిద్దిన్ పురం గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. వీరందరూ గిద్దలూరులో కూటమి అభ్యర్థి ముత్తుముల. అశోక్ రెడ్డి నామినేషన్ కు వెళ్లి తిరిగి అర్ధవీడు వెళుతుండగా ప్రమాదం జరిగింది. వెంటనే విషయం తెలుసుకున్న అశోక్ రెడ్డి కంభం ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించి, అన్ని విధాల పార్టీ ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## శేష వాహనంపై విహరించిన చెన్నకేశవ స్వామి



అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం లో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి ఆలయం లో బ్రహ్మోత్సవాలు వైభవంగానిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామివారు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు ఉత్సవమూర్తులను నేత్రపర్వంగా అలంకరించారు.ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు ధర్మకర్తలు గోపాలుని హరిహరరావు,సూరె సురేంద్ర,గుంటక సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి కార్యక్రమం పర్యవేక్షించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు.

## వైసీపీకి మద్దతు తెలిపిన బేల్దారి, హమాలీల సంఘం సభ్యులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలానికి చెందిన బేల్దారి, హమాలీల సంఘం సభ్యులు వైసీపీ ప్రభుత్వానికి, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి,ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి నాయకత్వానికి బేల్దారి సురేష్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపాయి ఈ సందర్భంగా వారికి కెపి నాగార్జున రెడ్డి,వైసీపీ కండువాలు కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## వైసీపీలో చేరిన టీడీపీ అంబవరం వార్డు మెంబెర్



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలం లోని అంబవరం పంచాయతీ టీడీపీ 9వ వార్డు మెంబెర్ చిన్న నరసింహులు, ఆయన అనుచరులు టీడీపీ ని వీడి గిద్దలూరు వైసీపీ అభ్యర్థి కెపి నాగార్జున రెడ్డి సమక్షంలో వైకాపాలో చేరారు. గిద్దలూరు మాజీ ఎంపీపీ కడప వంశిధర్ రెడ్డి, పంచాయతీ వైసీపీ నాయకులు శిరిపి నారాయణ రెడ్డి నాయకత్వంలో వీరు వైసీపీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి,వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గిద్దలూరులో వైసీపీ గెలుపుకు కృషి చేస్తామన్నారు.


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appcinted Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)